Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 166 సోమవారం 29-04-2024 పేజీలు : 5

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

# తెలంగాణ వైభవానికి ప్రతీక వరంగల్ జిల్లా : కేసీఆర్

వరంగల్ : వరంగల్ జిల్లా తెలంగాణ చరిత్రకు, వైభవానికి ప్రతీక అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సు యాత్ర చేపట్టిన ఆయన ఇవాళ వరంగల్ జిల్లాలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా గొప్పతనాన్ని కొనియాడారు. వరంగల్ మట్టితో, చరిత్రతో తనకు విడదీయరాని బంధం ఉన్నదని చెప్పారు.కేసీఆర్ ఇంకా ఏం మాట్లాడారో ఆయన మాటల్లోనే.. '42 డిగ్రీల ఎండ ఉన్నా ఇంత భారీ సంఖ్యలో తరలివచ్చిన నా అన్నాతమ్ముళ్లు, అక్కాచెల్లెళ్లకు నమస్కారం. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నయ్. చాలా చైతన్యం ఉన్న వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ పోటీ చేస్తున్నారు. ఆయనను మీరు భారీ మెజారిటీతో గెలిపించాలె. మీ ఆశీర్వాదాలతో ఆయన పార్లమెంటులో అడుగుపెట్టాలె' అన్నారు.

'తెలంగాణ చరిత్రకు వైభవానికి ప్రతీక మన వరంగల్ జిల్లా. నాడు ఉద్యమం జరిగే రోజుల్లో ఓరుగల్లు పోరుగల్లుగా మారితేనే తెలంగాణ వచ్చింది. ఈ మట్టితో, ఈ చరిత్రతో నాది విడదీయరాని బంధం. 1969 నుంచి విరామం ఎరగకుండా, రాజీపడకుండా పోరు చేసిన మన కాళోజీ, మన జయశంకర్ సార్‌ను తల్చుకుంటే ఉద్వేగభరితమైన ఆవేశం వస్తుంది' అని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు.ఎన్నికల్లో ఓట్లుపడే సమయంలో గోదావరి నదిని ఎత్తుకుపోతా అని ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రభుత్వానికి నోటిఫికేషన్ పంపిండని.. ఈ చేతగాని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నోరుమూసుకొని పడి ఉందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు మండిపడ్డారు. రోడ్‌షోలో భాగంగా హన్మకొండలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఎన్నికల్లో ఓట్లుపడే సమయంలో గోదావరి నదిని ఎత్తుకుపోతా అని ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రభుత్వానికి నోటిఫికేషన్ పంపిండని.. ఈ చేతగాని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నోరుమూసుకొని పడి ఉందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు మండిపడ్డారు. రోడ్‌షోలో భాగంగా హన్మకొండలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలపై మండిపడ్డారు.'ఇంతకు ముందు తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా బ్రహ్మాండంగా భూముల ధరలు పెరిగినయ్. రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా జరుగుతుండే. ఇప్పుడు డౌన్ అయ్యిందా ? పెరిగిందా?' అంటూ ప్రశ్నించారు. బంద్ అయ్యింది అంటూ జనం నినదించారు. 'అందులో బతికే వేల మంది ఇవాళ రోడ్లపై పడ్డారు. హైదరాబాద్, పెద్దపెద్ద నగరాల్లో గత ఐదునెలలుగా పర్మిషన్లు ఇస్తలేరు. పర్మిషన్లు ఇవ్వకపోవడానికి కారణం ఏందీ? తెలంగాణ రాష్ట్రంలో మనం టీఎస్ బీపాస్ తీసుకువచ్చాం. అప్లికేషన్ పెడితే 21 రోజుల్లో ఆటోమేటిక్‌గా పర్మిషన్ ఇవ్వాలి. అది చట్టం. ఇవాళ ఉన్న ముఖ్యమంత్రి, మంత్రివర్గం ఆ చట్టాన్ని ఉల్లంఘించి పర్మిషన్ ఇవ్వడం లేదు. ఎందుకో తెలుసా? వేరే రాష్ట్రాల్లో ఉన్నట్లుగా స్క్వేర్ ఫీట్ ఇంత అని కాంగ్రెస్ పార్టీకి లంచం ఇవ్వాలట. దాని కోసం మొత్తం ప్రగతిని ఆపేసి.. అభివృద్ధిని ఆపేసి పర్మిషన్లు ఇవ్వడం లేదు. పూర్తయిన బిల్డింగ్‌లకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదు. ఈ బండారం



బయటపెడతాం. రేపే.. ఎల్లుండో ముందుకుపోతాం' అని స్పష్టం చేశారు. 'ఈ ఎన్నికల్లో పోటీ చేసే ఇంకొక పార్టీ బీజేపీ పార్టీ. అది చాలా ప్రమాదకరమైన పార్టీ. దానికి ఎంతసేపు పంచాయితీలు పెట్టించుడు.. విద్వేషం తప్పా.. బీజేపీ ఎజెండాలో ప్రజల కష్టసుఖాలు ఉండవు. అందుకోసం యువకులను నేను కోరుతున్నా. వెర్రి ఆవేశం కాదు. పిచ్చి ఆవేశం కాదు. ఈ దేశం మీది. ఈ రాష్ట్రం మీది. రేపటి భవిష్యత్ మీది. ఈ విషయాలను ఊర్లు, బస్తీలు, గ్రామాల్లో చర్చ పెట్టాలి. బీజేపీ ఎజెండాలో ప్రజల కష్ట సుఖాలు ఉంటాయా? మోదీ వంద నినాదాలు చెప్పారు. బేటీ బచావో.. బేటీ పడావో. ఎక్కడన్న ఏమైనా వచ్చిందా? జన్‌ధన్ యోజనలో ఎవరి బ్యాంకులకైనా రూ.5లు వచ్చినయా? విదేశాలకెళ్లి నల్లధనం తెస్తా.. ఇంటికి రూ.15లక్షలు ఇస్తా అన్నడు. మరి ఇచ్చిండా? రూ.15లు కూడా రాలేదు. అమృత్‌కాల్ వచ్చిందా? అచ్చేదిన్ వచ్చిందా? అచ్చేదిన్ రాలేదు కానీ, సచ్చేదిన్ వచ్చింది' అన్నారు.స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు మండిపడ్డారు. వరంగల్, హనుమకొండలో కేసీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. 'ఇక్కడ ఒక మనిషికి టికెట్ ఇచ్చాం. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు మండిపడ్డారు. వరంగల్, హనుమకొండలో కేసీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. 'ఇక్కడ ఒక మనిషికి టికెట్ ఇచ్చాం. ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చాం. ఇప్పుడు ఎందుకు పార్టీ మారిపోయిండు. ఎందుకోసం మారిండు పార్టీ ? కడియం శ్రీహరి చేసిన మోసానికి శాశ్వతంగా రాజకీయ జీవితాన్ని సమాధి చేసుకున్నడు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. ఇంకో మూడునెలల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక రాక తప్పదు. మన రాజయ్య ఎమ్మెల్యే కాక తప్పదు. మీరు రాసిపెట్టండి. నేను చెబుతున్న జరుగబోయేది సత్యం. ఖచ్చితంగా మూడునెలల్లో ఉప ఎన్నిక రాక తప్పదు. ఇదే రాజయ్య ఎమ్మెల్యే కాక తప్పదు. ద్రోహులకు చెప్పే గుణపాఠం అదే'నన్నారు.

## ఏడాదిలోపే రాష్ట్ర రాజకీయాలను కేసీఆర్ మళ్లీ శాసించే రోజు వస్తుంది: కేటీఆర్

- లోక్ సభ ఎన్నికల్లో 10, 12 సీట్లు గెలుచుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపు
- హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతం కాకుండా అడ్డుకుంటామని వ్యాఖ్య - ఆ శక్తి బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని వెల్లడి

హైదరాబాద్ : లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 10, 12 ఎంపీ సీట్లను బీఆర్ఎస్ గెలుచుకుంటే.. ఏడాదిలోపే కేసీఆర్ మళ్లీ రాష్ట్ర రాజకీయాలను శాసించే రోజు వస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకారామారావు వ్యాఖ్యానించారు. 70 ఏళ్ల వయసులో తుంటి విరిగినా, బిడ్డ జైల్లో ఉన్నా, నమ్మినవాళ్లు మోసం చేసి వేరే పార్టీల్లోకి వెళ్తున్నా కూడా.. కేసీఆర్ బస్సుయాత్ర పేరిట జనంలో తిరుగుతున్నారని చెప్పారు. తల్లి లాంటి పార్టీకి కష్టం వచ్చినప్పుడు పంచాయతీలేమైనా ఉంటే పక్కన పెట్టి అండగా నిలవాలని కోరారు.హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగానీ.. కేంద్ర పాలిత ప్రాంతం గానీ కాకుండా అడ్డుకునే శక్తి బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మార్చకుండా అడ్డుకొనే శక్తి కూడా బీఆర్ఎస్ కే ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపైనా విమర్శలు గుప్పించారు. 2014లో బడా భాయి మోదీ మోసం చేసి ఓట్లు దండుకున్నారని.. జన్ ధన్ ఖాతాలు తెరిస్తే ఒక్కొక్కరికి రూ.15 లక్షలు ఖాతాలో వేస్తామని ఓట్లు వేయించుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పుడు ఆరు గ్యారంటీల పేరిట చోటా భాయి రేవంత్ మోసం చేశారని మండిపడ్డారు. జాతీయ రహదారుల నిర్మాణం కోసం సెస్ వసూలు చేసిన



ప్రధాని నరేంద్ర మోదీ.. మళ్లీ టోల్ చార్జీలు ఎందుకు వసూలు చేస్తున్నారని కేటీఆర్ నిలదీశారు. కరీంనగర్ లో బీజేపీ, బీఆర్ఎస్ మధ్యే పోటీ ఉంటుందని.. ఎందుకంటే కాంగ్రెస్, బీజేపీల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ తరఫున ముక్కు ముఖం తెలియని డమ్మీ అభ్యర్థిని నిలబెట్టారని విమర్శించారు.

## ఆ పాపాలను కొనసాగిస్తున్న కాంగ్రెస్ యువరాజు.. రాహుల్ పై మోదీ ధ్వజం

- రాజులు, మహారాజులను అవమానిస్తూ వచ్చిన రాహుల్.. నవాబులు, సుల్తాన్ల అరాచకాలపై మౌనంగా ఉన్నారు
- బుజ్జగింపు రాజకీయాల కోసమే రాహుల్ ఆరాటమని మండిపాటు
- కర్ణాటకలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో విమర్శలు

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు కోసమే దేశ చరిత్ర, స్వాతంత్ర్య పోరాటాలకు సంబంధించిన పుస్తకాలను రాయించిందని.. కాంగ్రెస్ యువరాజు ఆ పాపాలను నేటికీ కొనసాగిస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. రాజులు, మహారాజులను అవమానించిన రాహుల్ గాంధీ.. బుజ్జగింపు రాజకీయాల కోసం నవాబులు, సుల్తాన్ల అరాచకాలపై మాత్రం ఏమీ మాట్లాడటం లేదని విమర్శించారు. కర్ణాటకలోని బెళగావిలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. గతంలో దేశంలో రాజులు, మహారాజులు పేదల భూములను ఆక్రమించారని రాహుల్ గాంధీ ఆరోపించా రని.. ఛత్రపతి శివాజీ, కిత్తూరు రాణి చన్నమ్మ వంటి వారిని కూడా అవమానించారని విమర్శించారు. ఓ వర్గం ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల కోసమే అలా మాట్లాడారని ఆరోపించారు. అదే మొఘల్ చక్రవర్తి ఔరంగ జేబు పాల్పడిన దారుణాలు, దేవాలయాలను కూల్చివేసిన విషయం గురించి రాహుల్



మరచిపోయారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ 'యువరాజు' రాహుల్ గాంధీ భారత రాజులు, మహారాజులను అవమానించారని, కానీ బుజ్జగింపు రాజకీయాల కోసం నవాబులు, నిజామ్‌లు, సుల్తాన్లు, బాద్షాల

మిగతా 2లో

## కోటీశ్వరుల కోసమే మోడీ ప్రభుత్వం

2లో

## మణిపూర్‌లో 6 పోలింగ్ బూత్‌ల్లో ఈనెల 30న రీపోలింగ్

ఇంఫాల్ : లోక్‌సభ ఎన్నికల రెండోవిడత పోలింగ్‌లో ఈ నెల 26న హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్న ఔటర్ మణిపూర్ పార్లమెంటరీ నియోజకవర్గం లోని 6 పోలింగ్ కేంద్రాల్లో ఈనెల 30న రీపోలింగ్ జరుగుతుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఆదేశించింది. పోలింగ్ రద్దయిన 6 కేంద్రాల్లో నాలుగు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ముగియడానికి ముందే గుర్తు తెలియని వ్యక్తులు ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను ధ్వంసం చేశారు.ఒక పోలింగ్ స్టేషన్‌లో ఓటింగ్ మిషన్‌లో సమస్యలు తలెత్తాయి.కొందరి బెదిరింపులు, భయాల మధ్య మరో పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ పూర్తి కాలేదు.

మణిపూర్‌లో ఏప్రిల్ 19న జరిగిన తొలి విడత ఎన్నికల్లోనూ ఇన్నర్ మణిపూర్ నియోజకవర్గంలో హింసాత్మక సంఘటనలు జరిగాయి. సుమారు 3000 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరగ్గా, 11 పోలింగ్ కేంద్రాల్లో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈవీఎంలను కొందరు దుండగులు



ధ్వంసం చేశారు. దీంతో 11 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన ఓటింగ్ చెల్లదని ఈసీ ప్రకటించింది. రెండో విడత పోలింగ్‌కు నాలుగు రోజుల ముందు ఏప్రిల్ 22న రీపోలింగ్ నిర్వహించింది.

## నేడు, రేపు జరభద్రం!.. తెలంగాణలో 45 డిగ్రీలు దాటేసిన ఉష్ణోగ్రతలు..

2లో

- హడలిపోతున్న ప్రజలు

## ఆ పాపాలను కొనసాగిస్తున్న
# కాంగ్రెస్ యువరాజు.. రాహుల్ పై మోదీ ధ్వజం

అరాచకాలపై మౌనం పాటిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ఆరోపించారు. 'వారసత్వం పన్ను' గురించి కూడా కాంగ్రెస్‌పై తన విమర్శలను మోడీ కొనసాగించారు. శాంతి భద్రతల పరిస్థితిపై కర్నాటక ప్రభుత్వాన్ని ఆయన లక్షంగా చేసుకున్నారు. ప్రధాని మోడీ కర్నాటకలోని బెళగావిలో ఒక మెగా బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ప్రజల ఆస్తులు పెంచేందుకు బిజెపి పని చేస్తున్నదని, కానీ కాంగ్రెస్ యువరాజు (రాహుల్ గాంధీ), ఆయన సోదరి (ప్రియాంక గాంధీ) తాము అధికారంలోకి వస్తే దేశాన్ని 'ఎక్స్‌రే' తీసుకుంటామని ప్రకటిస్తున్నారని చెప్పారు.'వారు మీ ఆస్తి, బ్యాంకు లాకర్లు, భూములు, వాహనాలు, 'స్త్రీధన్', మహిళల ఆభరణాలు, బంగారం, మంగళసూత్రం ఎక్స్‌రే తీసుకుంటారు. వారు ప్రతి ఇంటిపై దాడి చేసి మీ ఆస్తులు లాక్కుంటారు. లాక్కున్న తరువాత దానిని తిరిగి పంచడం గురించి వారు మాట్లాడుతున్నారు, తమ ప్రియతమ వోటు బ్యాంకుకు దానిని ఇవ్వాలని కోరుకుంటున్నారు' అని మోడీ చెబుతూ, ఆ లూటీని మీరు అనుమతిస్తారా అని అడిగారు. 'కాంగ్రెస్‌ను అలర్ట్ చేయాలని అనుకుంటున్నా. ఆ ఉద్దేశాన్ని మానుకోండి. మోడీ జీవించి ఉన్నంత వరకు దానిని అనుమతించేది లేదు' అని మోడీ స్పష్టం చేశారు. 'బుజ్జగింపులు, వోటు బ్యాంకుపై దృష్టితోనే కాంగ్రెస్ మన చరిత్ర, మన స్వాతంత్ర్య ఉద్యమం గురించి రచన సాగేలా చూసింది.ఇప్పటికీ కాంగ్రెస్ 'యువరాజు' ఆ పాపాన్ని కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ యువరాజు ఇటీవలి ప్రకటనను మీరు వినే ఉండాలి. భారత రాజులు, మహారాజులు అణచివేతకు పాల్పడ్డారు. వారు (రాజులు, మహారాజులు) ప్రజల ఆస్తులు, భూములు కబళించారని ఆయన (రాహుల్) ఆరోపించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్, కిట్టూర్ రాణి చిన్నమ్మ వంటి మహామహులలను కాంగ్రెస్ యువరాజు అవమానించారు. శివాజీ, చిన్నమ్మ పాలన, దేశభక్తి ఈనాటికీ మనకు స్ఫూర్తిదాయకంగా ఉంటున్నాయి' అని ప్రధాని చెప్పారు. ఈనాటికీ దేశవ్యాప్తంగా మన్ననలు అందుకుంటున్న పూర్వపు మైసూరు రాజకుటుంబం సేవలను మోడీ గుర్తు చేస్తూ, 'కాంగ్రెస్ యువరాజు ప్రకటనలు ఉద్దేశపూరితమైనవి, వోటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాలే లక్షంగా ఉన్నవి' అని ఆరోపించారు.'యువరాజుల రాజులు, మహారాజుల గురించి చెడుగా మాట్లాడుతుంటారు, కానీ భారత చరిత్రలో నవాబులు, నిజాములు, సుల్తాన్లు, బాద్షాలు సాగించిన 'అణచివేతల' గురించి యువరాజు నోరు మూతపడింది, ఆయన నోరు వారిపై మూతపడింది.

కానీ, రాజులు, మహారాజులను ఆయన అవమానించారు' అని మోడీ విమర్శించారు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు అణచివేత చర్యలు రాహుల్ కు గుర్తు ఉండవని మోడీ ఆరోపిస్తూ, 'అతను (ఔరంగజేబు) మన ఆలయాలు పెక్కింటిని అపవిత్రం చేశాడు, వాటిని ధ్వంసం చేశాడు. ఔరంగజేబును కొనియాడే పార్టీలతో కాంగ్రెస్ ఆనందంగా పొత్తులు పెట్టుకుంటోంది%ఁ% మన మత ప్రదేశాలను ధ్వంసం చేసిన, గోవులను చంపిన వారిని అవి గుర్తు పెట్టుకోవు. భారత విభజనలో పాత్ర ఉన్న నవాబు కూడా వారికి గుర్తు రాడు' అని ఆక్షేపించారు.బెనారస్ హిందు విశ్వవిద్యాలయం ఏర్పాటులో బెనారస్ రాజు, ఆలయాల పునర్నిర్మాణంలో మహారాణి అహల్యాబాయి హొల్కర్ చేసిన కృషిని మోడీ గుర్తు చేశారు. 'అంబేద్కర్ ప్రతిభను గుర్తించింది బరోడా మహారాజు%ఁ% కాంగ్రెస్ యువరాజుకు రాజులు, మహారాజుల సేవలు గుర్తు ఉండవు. వోటు బ్యాంకు కోసం వారు ధైర్యంగా రాజులు, మహారాజులకు వ్యతిరేకంగా మాట్లాడగలరు కానీ నవాబులు, సుల్తాన్లు, బాద్షాలకు వ్యతిరేకంగా మాట్లాడే సాహసం చేయరు' అని ఆయన అన్నారు.

కాంగ్రెస్ 'బుజ్జగింపు మనోభావనలు' దేశం ముందు బహిర్గతం అయ్యాయి, అదే వారి మేనిఫెస్టోలో ప్రతిబింబిస్తోందని మోడీ ఆరోపించారు. కాంగ్రెస్ కర్నాటకలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మొత్తం రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి అధ్వానం అయిందని మోడీ ఆరోపించారు. బెళగావిలో ఆదివాసీ మహిళపై అత్యాచారం, చిక్కోడిలో ఒక జైన మత గురువు హత్య గురించి ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. కర్నాటక పరువుకు భంగం కలిగించిన సిగ్గుచేటు ఘటనలు అవి అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్'వారసత్వ పన్ను' కోసం 'ప్రమాదకర' సూత్రంతో వచ్చిందని, ఆ పన్ను కింద ఆ పార్టీ అధికారంలోకి వస్తే తమ పిల్లల కోసం జనం ఆదా చేసే డబ్బు లేదా ఆస్తిపై పన్ను వేస్తుందని మోడీ ఆరోపించారు. వెటరన్ బిజెపి నేత, బెళగావిలోని పార్టీ అభ్యర్థి బిఎస్ యెద్యూరప్ప, కర్నాటక మాజీ ముఖ్యమంత్రి జగదీస్ శెట్టార్, చిక్కోడి అభ్యర్థి అన్నాసాహెబ్ శంకర్ జోల్లె కూడా సభలో పాల్గొన్నారు.

# కోటీశ్వరుల కోసమే మోడీ ప్రభుత్వం

**- నవీన్ ప్రభుత్వం 'కొద్ది మంది' కోసమే ఉన్నది - ఒడిశా ఎన్నికల ర్యాలీలో రాహుల్ గాంధీ**

**కటక్ :** కోటీశ్వరుల కోసమే ఢిల్లీ నుంచి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని నడుపుతుండగా, ఒడిశాలో ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ 'ఎవరో కొద్ది మంది వ్యక్తుల' కోసం పాలన సాగిస్తున్నారని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆదివారం ఆరోపించారు. కటక్ సాలెపూర్‌లో ఒక ఎన్నికల ర్యాలీలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ, బిజెడి, బిజెపి పరస్పరం ఎన్నికల పోరు సాగిస్తున్నప్పటికీ వాస్తవంలో అవి కలసి పని చేస్తున్నాయని అన్నారు.'దానిని భాగస్వామ్యం లేదా వివాహం అనండి, రెండూ బిజెడి, బిజెపి కలసే సాగుతున్నాయి' అని ఆయన అన్నారు. నవీన్ పట్నాయక్‌పై రాహుల్ విరుచుకుపడుతూ, ఆయన ముఖ్యమంత్రే అయినా రాష్ట్రంలో బిజెడి ప్రభుత్వాన్ని ఆయన సహాయకుడు వికె పాండియన్ నడుపుతున్నారని ఆరోపించారు. ప్రధానిని పరోక్షంగా రాహుల్ ప్రస్తావిస్తూ, 'అంకుల్‌జీ, నవీన్‌బాబు ఒడిశా పాన్ (పిఎఎన్ఎన్) ఇచ్చారు. అవి పాండియన్, అమిత్ షా, నరేంద్ర మోడీ, నవీన్ పట్నాయక్‌కు సంకేతాక్షరాలు. వారు మీ సంపదను దోచుకున్నారు' అని విమర్శించారు.'గనుల కుంభకోణం ద్వారా రూ. 9 లక్షల కోట్లు లూటీ చేశారు. భూముల కబ్జాల ద్వారా రూ. 20 వేల కోట్లు దోచుకున్నారు. మొక్కల కుంభకోణం రూ. 15 వేల కోట్ల మేరకు జరిగింది. ఇక్కడ, ఢిల్లీలోను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ డబ్బును మీకు తిరిగి ఇవ్వడం ప్రారంభిస్తాం' అని రాహుల్ చెప్పారు. అదే విధంగా తెలంగాణలో బిఆర్ఎస్ బిజెపితో కలసి పని చేస్తుండేది. ఆ పార్టీకి అధికార చ్యుతి కలిగించారు' అని రాహుల్ చెప్పారు.

'నవీన్ బాబు మీకు పాండియన్‌ను ఇచ్చారు. కాంగ్రెస్ మీకు ఏది ఇస్తుందో మీకు చెబుతాను. మేము కేంద్రంలో అధికారంలోకి వస్తే మే ఐదు విప్లవాత్మక పనులు చేస్తాం. నిరుపేద కుటుంబాల జాబితా ఒకటి తయారు చేస్తాం.ప్రతి కుటుంబంలో నుంచి ఒక మహిళను ఎంపిక చేసి, ఆమె బ్యాంకు ఖాతాలోకి ఏటా లక్ష రూపాయలు బదలీ చేస్తాం. అది నెలకు రూ. 8500 అవుతుంది' అని ఆయన తెలియజేశారు.

"పెహ్లీ నౌకరీ పక్కీ' అనే పథకాన్ని తెస్తాం. డిగ్రీలు, డిప్లొమాలు ఉన్న నిరుద్యోగ యువజనులు అందరూ అప్రెంటిస్‌షిప్‌లు పొందుతారు. సంవత్సరానికి మీకు మొదటి ఉద్యోగం గ్యారంటీ ఇస్తాం.ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ఆఫీసులలో ఆ ఉద్యోగం ఉంటుంది' అని ఆయన వివరించారు. కాంగ్రెస్ ఒడిశాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే మహిళలకు నెలకు రూ. 2000, నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3000, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సిలిండర్‌కు రూ. 500తో ఎల్‌పిజి ఇస్తుందని హామీ ఇచ్చారు. 'అంకుల్‌జీ 22 మంది కోటీశ్వరుల కోసం పని చేస్తే మేము కోట్లాది మంది లక్షాధికారులను సృష్టించబోతున్నాం' అని చెప్పారు.

# రూ. 600 కోట్ల డ్రగ్స్ పట్టివేత




**గుజరాత్ :** దేశంలో మరో అతిపెద్ద డ్రగ్స్ రాకెట్‌ను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) ఛేదించింది. భారత్ లోకి అక్రమంగా మాదక ద్రవ్యాలు సరఫరా చేయాలనుకున్న పాకిస్థానీయుల కుట్రల్ని భగ్నం చేసింది. యాంటీ టెర్రరిస్ట్ స్కాడ్ (ఏటిఎస్), నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) చేపట్టిన ఆపరేషన్‌లో భాగంగా రూ. 602 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్ తీరంలో ఏకంగా 86 కిలోల డ్రగ్స్‌ను అధికారులు సీజ్ చేశారు. నిందితులను అదుపు లోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తుండగా, ఎదురు కాల్పులకు పాల్పడ్డారు. వారిని చుట్టుముట్టిన 14 మందిని అరెస్ట్ చేశారు. వీరిని పాకిస్థాన్‌కు చెందిన వారిగా గుర్తించారు. ఇటీవల గుజరాత్, రాజస్థాన్‌లో రహస్యంగా నడుపుతున్న డ్రగ్ ల్యాబ్‌ల గుట్టును నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో రట్టు చేసింది. ఈ ప్రాంతం లోని మూడు తయారీ కేంద్రాల నుంచి సుమారు రూ. 300 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. ఈ సంఘటన జరిగిన మరుసటి రోజే గుజరాత్ తీరంలో పెద్ద ఎత్తున డ్రగ్స్ పట్టుబడటం కలకలం రేపుతోంది.

## నేడు, రేపు జరభద్రం!.. తెలంగాణలో
# 45 డిగ్రీలు దాటేసిన ఉష్ణోగ్రతలు..

**- నిప్పుల కొలిమిలా తెలంగాణ**
**జమ్మికుంటలో వరుసగా రెండోరోజు కూడా 45**
**- డిగ్రీలు దాటేసిన ఉష్ణోగ్రతలు**
**బయటకు వచ్చేందుకు భయపడుతున్న జనం**
**వడదెబ్బతో రాష్ట్రంలో ఇద్దరి మృతి**



తెలంగాణ రోజురోజుకు నిప్పులు కొలిమిలా మారుతోంది. 45 డిగ్రీలు దాటేసిన ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల దిశగా పరుగులు పెడుతున్నాయి. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ప్రజలు బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. ఉదయం 10 గంటల తర్వాత రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండ వేడిమికి తోడు వడగాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నిన్న కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో వరుసగా రెండో రోజు కూడా ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటేసి 45.6 డిగ్రీలకు చేరుకున్నాయి. అంతకుముందు రోజు 45.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.నల్గొండ జిల్లా మాడ్గులపల్లి, ములుగు జిల్లా మల్లూరు 45.2 డిగ్రీలు, జగిత్యాల జిల్లా వెల్గటూరు, ములుగు జిల్లా ధర్మవరంలో 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, రాష్ట్రవ్యాప్తంగా 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటేశాయి. హైదరాబాద్ ముసాపేటలోని బాలాజీనగర్‌లో అత్యధికంగా 43 డిగ్రీలు రికార్డు కాగా, నగరంలోని మిగతా ప్రాంతాల్లో 42 డిగ్రీలకు పైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నేడు, రేపు ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీచేసింది. నేడు, రేపు కొన్ని జిల్లాల్లో మాత్రం తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా తెలిపింది. కాగా, వడదెబ్బ కారణంగా సూర్యాపేట జిల్లా కొత్తగోల్‌తండాకు చెందిన కూలీ బానోత్ మంగ్యా (40), హనుమకొండ జిల్లా పులుకుర్తికి చెందిన ఎండనూరి రాజు (35) ప్రాణాలు కోల్పోయారు.

# మహారాష్ట్రలో 35 స్థానాలు గెలుస్తాం : సంజయ్ రౌత్




**లోక్‌సభ** ఎన్నికల్లో మహారాష్ట్రలో విపక్షకూటమి మహావికాస్ అఘాడీ 30 నుంచి 35 స్థానాలను సాధించుకుంటుందని శివసేన (యూబీటీ) నాయకుడు సంజయ్ రౌత్ ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్ర ప్రతిష్ట కోసం భారామతి నుంచి పోరాటం జరుగుతుందని ఆయన ఆదివారం విలేఖరులతో మాట్లాడారు. మాజీ సిఎం , శివసేన యూబీటీ అధినేత ఉద్ధవ్ థాక్రే భారామతి లోక్‌సభ పరిధిలో కడక్ వాస్తా నుంచి త్వరలో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని చెప్పారు. మహారాష్ట్ర ప్రజలంతా సుప్రియా సులే వైపు ఉన్నారని స్పష్టం చేశారు. భారామతి ఎంపీ అభ్యర్థిగా శరద్ పవార్ కుమార్తె సులే బరిలో దిగారు.ఆమె ప్రత్యర్థిగా డిప్యూటీ సీఎం అజిత్ పవర్ భార్య సునేత్ర పవార్ పోటీ చేస్తున్నారు. దీంతో విజయం ఎవరిని వరిస్తుందో అన్న అంశం ఆసక్తిగా మారింది. ఇప్పటికే బారామతి స్థానం నుంచి సుప్రియా మూడుసార్లు ఎన్నికయ్యారు. .నాలుగోసారి ఆమె బరిలో ఉన్నారు. మహారాష్ట్ర లోని మహావికాస్ అఘాడీ కూటమిలో ఎన్సీపీ (శరద్ పవార్), కాంగ్రెస్ పార్టీ , శివసేన (యుబీటి) పార్టీలు ఉన్నాయి. శరద్ పవార్ సోదరుడే అజిత్ పవార్. ఈ ఎన్నికల్లో తన భార్య సునేత్ర పవార్ భారీ ఆధిక్యతతో విజయం సాధిస్తారని డిప్యూటీ సిఎం అజిత్ పవార్ కూడా విశ్వసిస్తున్నారు.

## ఫార్మా కంపెనీ అగ్నిప్రమాదంలో ఆరుగురి ప్రాణాలు కాపాడిన బాలుడికి సీఎం రేవంత్ రెడ్డి సన్మానం

**- గత శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లాలోని ఓ ఫార్మా కంపెనీలో అగ్నిప్రమాదం**
**- ప్రమాద సమయంలో కంపెనీలో 50 మంది కార్మికులు**
**- కొందరు కిటికీల్లోంచి దూకి ప్రాణాలు కాపాడుకున్న వైనం**
**- ధైర్యంగా భవనంపైకి ఎక్కి తాడు కట్టిన బాలుడు సాయిచరణ్**
**- తాడు పట్టుకుని బయటికి వచ్చిన మిగిలిన కార్మికులు**



రంగారెడ్డి జిల్లా నందిగామలో గత శుక్రవారం నాడు ఓ ఫార్మా కంపెనీలో అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదం జరిగిన సమయంలో 50 మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. వారిలో చాలామంది కిటికీల్లోంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. కొందరు బయటికి రాలేక చిక్కుకుపోగా, ఓ బాలుడి సమయస్ఫూర్తి వారిని కాపాడింది. నందిగామకు చెందిన సాయిచరణ్ అనే బాలుడు ఎంతో సాహసోపేతంగా ఫార్మా కంపెనీ భవనంపైకి ఎక్కి తాడు కట్టడంతో, ఆ తాడును పట్టుకుని ఆరుగురు కార్మికులు సురక్షితంగా బయటికి రాగలిగారు. బాలుడు సాయిచరణ్ ను పోలీసులు, అగ్నిమాపకసిబ్బంది, ఇతరులు ఎంతగానో అభినందించారు. కాగా, సాయిచరణ్ సాహసానికి సంబంధించిన సమాచారం తెలంగాణకు సీఎంవోకు కూడా చేరింది. నేడు ఆ బాలుడ్ని తన కార్యాలయానికి పిలిపించిన రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. బాలుడి తల్లిదండ్రులతోనూ రేవంత్ మాట్లాడారు. కార్మికులను కాపాడడంలో ప్రదర్శించిన తెగింపు వివరాలను రేవంత్ రెడ్డి బాలుడు సాయిచరణ్ ను అడిగి తెలుసుకున్నారు. బాలుడి ధైర్యసాహసాల పట్ల సీఎం ముగ్ధుడయ్యారు.

## రామమందిరంపై 70 ఏళ్లుగా తేల్చని కాంగ్రెస్: అమిత్ షా



రామ మందిరం అంశాన్ని ఎటూ తేల్చకుండా కొనసాగించినందుకు' ప్రతిపక్షంపై కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం విమర్శనాస్త్రాలు సంధించారు. 'కరసేవకులపై కాల్పులు జరిపిన వారికి, రామ మందిరం నిర్మించిన వారికి' మధ్య ఎన్నికల పోరులో ప్రజలు ఒకరిని ఎంచుకోవాలని అమిత్ షా కోరారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఈటాహ్ కాస్‌గంజ్ నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజ్‌వీర్ సింగ్ తరఫున బహిరంగ ర్యాలీలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. రామ మందిరం ప్రతిష్ఠాపన ఉత్సవానికి హాజరు కానందుకు ప్రతిపక్ష నేతలను అమిత్ షా విమర్శిస్తూ, 'ప్రతిష్ఠాపన ఉత్సవానికి హాజరుకాని వారికి కరసేవకులపై కాల్పులు జరిపింది తామేనని తెలుసు' అని అన్నారు. 'రామ భక్తులపై కాల్పులు జరిపిన వారు, రామ మందిరం నిర్మించిన వారు' అనే రెండు గ్రూపులు ఉన్నాయని, జనం ఒక గ్రూప్‌ను ఎంచుకోవాలని ఆయన అన్నారు.'కాంగ్రెస్, రాహుల్ 'బాబా', అఖిలేశ్ యాదవ్ పార్టీ (సమాజ్‌వాది పార్టీ) 70 ఏళ్లకు పైగా రామ మందిరం అంశాన్ని నాన్చారు. మీరు మోడీజీని రెండవ సారి ప్రధానిని చేశారు. ఆయన జనవరి 22న ప్రతిష్ఠాపన ఉత్సవం నిర్వహణ ద్వారా 'జై శ్రీరామ్' అన్నారు' అని అమిత్ షా చెప్పారు. వెనుకబడిన వర్గాల వారిని ప్రతిపక్షాలు అలక్ష్యం చేశాయని కూడా మంత్రి ఆరోపించారు. నరేంద్ర మోడీ ప్రధాని అయిన తరువాత వారికి హక్కులు మంజూరు చేశారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని అమిత్ షా తూర్పారపడుతూ, 'బిజెపికి 400 సీట్లు వచ్చినట్లయితే, అది రిజర్వేషన్ తొలగిస్తుందని రాహుల్ గాంధీ చెబుతున్నారు. మాకు రెండు సార్లు పూర్తి మెజారిటీ లభించిందని, కానీ నరేంద్ర మోడీ రిజర్వేషన్ మద్దతుదారు అని చెప్పాలని అనుకుంటున్నాను' అని తెలిపారు. 'బిజెపి ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఒబిసిలకు రిజర్వేషన్లను తొలగించదని, వేరెవరినీ ఆ పని చేయనివ్వదని చెప్పాలని అనుకుంటున్నా' అని అమిత్ షా తెలిపారు.నిరుపేదలకు ఉచిత రేషన్, ఇళ్లుతో సహా బిజెపి పథకాలను అమిత్ షా వివరిస్తూ, బిజెపి అధికారంలోకి వచ్చినట్లయితే, ఉచిత రేషన్ పథకం 2029 వరకు కొనసాగుతుందని చెప్పారు. కుటుంబ సభ్యులను మాత్రమే ఎన్నికల్లో నిలబెట్టినందుకు సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్‌ను ఆయన విమర్శించారు.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# కోమటిపల్లి లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

-బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

-మండలధ్యక్షుడు కూరెల్లి సతీష్

తొలి అక్షరం/ ఇనుగుర్తి,ఏప్రిల్28:బలరాం నాయక్ ను ఎంపీగా గెలిపించాలని కోరుతూ మండలంలోని కోమటిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.దీనికి పార్టీ మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, ఎంపిటిసిలు తమ్మడపల్లి రజిని కుమార్, కదిరె జగన్ గౌడ్, జిల్లా నేతలు గుజ్జునూరి బాబురావు, చిన్నాలకట్టయ్య తదితరులు హాజరై కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. చేతి గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా కూరెల్లి సతీష్ మాట్లాడుతూ...మాజీ కేంద్రమంత్రిగా బలరాం నాయక్ ఎంతో అభివృద్ధి చేశారని,భారీ మెజారిటీతో బలరాం నాయక్ ను ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మ గాని ఐలయ్య,శీను,కొట్టం యాగయ్య,యూత్ నాయకులు కొట్టం చరణ్,గండు అజయ్,రాజు,గొలుసు మల్లేశం,మహేష్,మండల నాయకులు మల్లం యాగయ్య,వెంకన్న,జానీ, రామ్మూర్తి,రమేష్, జయంత్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయండి

-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి

తొలి అక్షరం/పినపాక,ఏప్రిల్28:పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ యస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత విజయాన్ని కాంక్షిస్తూ ఈ నెల 30న జిల్లాలో ఎన్నికల ప్రచారానికి విచ్చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బస్సు యాత్రను విజయవంతం చేయాలని పినపాక మండలం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఆదివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ....సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు.30వ తేదీన బీ ఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు భవాని శంకర్,ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సహకార



సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, సొసైటీ వైస్ చైర్మన్ బత్తుల వెంకటరెడ్డి,కొండేరు రాము,ఎంపీటీసీ సత్యం,కో ఆప్షన్ సభ్యులు జహంగీర్,సొసైటీ డైరెక్టర్ కామేశ్వరరావు, రాయల సత్యనారాయణ,సుధాకర్ రెడ్డి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురేద్దాం

-బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

-కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

-జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పళ్ళ మాలతి రెడ్డి

-జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోబ్బ సోమిరెడ్డి

తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్28: మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పళ్ళ మాలతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోబ్బ సోమిరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం వారు ఒక ప్రకటన లో మాట్లాడుతూ... ఉద్యమాల గడ్డ మానుకోట పై ఈసారి కచ్చితంగా కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ప్రజా జీవితంలో మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ కలమషం లేని నాయకుడని, కాంగ్రెస్ కార్యకర్తలు విభేదాలు వీడి ఐక్యమత్యంతో ముందుకు సాగాలని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు పొంగిలేటి





శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు నెహ్రూ నాయక్ లు, ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం ఎంతో కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు.మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో బలరాం నాయక్ ను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.మోడీ ప్రభుత్వం లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని, భారీ మెజార్టీతో బలరాం నాయక్ ను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# కవితమ్మ ను భారీ మెజారిటీతో గెలిపించాలి



-ఈ నెల 30న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సీరోలు మండల పర్యటన

తొలి అక్షరం/కురవి,ఏప్రిల్28: ఉమ్మడి కురవి మండలంలోని సీరోలు మండలంలో కొర్ల కుంట తండ గ్రామ పంచాయతీలో మండల నాయకులు సమావేశం జరిపారు.పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాలోత్ కవితమ్మ ను గెలిపించవలసింది గా కోరుతూ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ ఈనెల 30వ తారీఖున సీరోలు మండలం లోని అన్ని గ్రామాల పర్యటించి,మాలోత్ కవితమ్మ గెలుపుకు మీ మండల ప్రజలు పూర్తి సహాయ సహకారాలతో కవితమ్మను భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా మండల నాయకులు కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను చేపించాలంటే ఈ ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి అధిక మెజారిటీ ఇచ్చి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు గుగులోతు రవి నాయక్, సీరోలు ఎంపీటీసీ తేజవత్ బోజ్యా నాయక్, మాజీ సర్పంచ్ ఆంగోత్ రాజు,పార్టీ అధ్యక్షుడు ఇస్లావత్ శ్రీనివాస్,సీనియర్ నాయకులు భానోత్ రవి , ఆంగోత్ పూల్ సింగ్, బానోత్ మంగు,ఇస్లావత్ వీరన్న, ఆంగోత్ వెంకన్న, బానోత్ సైదులు,బానోతు దిలీప్, సుధాకర్,హేమ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రభుత్వ కాలేజీలను ఎంచుకోవాలి

-ఇంటర్ పూర్తి అయిన విద్యార్థుల ఇంటికెళ్ళి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ఆహ్వానిస్తున్న లెక్చలర్లు

-అనుభవజ్ఞులైన అధ్యాపకులచె బోధన

-ఉచితంగా దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్



తొలి అక్షరం/మరిపెడ,ఏప్రిల్28:మరిపెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు చేరాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత ఆదేశానుసారం లెక్చలర్లు ఇంటర్ పాసైన విద్యార్థుల తల్లితండ్రుల ఇంటికెళ్లి కరపత్రం అందజేసి ప్రభుత్వ కళాశాలలో చేరాలని ఆహ్వానించారు.కళాశాలలో ప్రవేశం పొందే విద్యార్థులకు ఉచితంగా దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి వెంకన్న,టి.లక్ష్మ,ఎస్ కే యాకుబ్,వీరన్న పాల్గొన్నారు.

## దేశం అభివృద్ధి పదంలో ముందుకు సాగాలంటే మళ్లీ మోదినే రావాలి

-బిజెపి 80 శాతం గెలుపు ఖాయం

-బిజెపి ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్,బిజెపి మండల అధ్యక్షులు కర్ణాకర్



తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్28:భారతదేశ అభివృద్ధి ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనే సాధ్యపడుతుందని బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు కరుణాకర్ అన్నారు.మండలం లోని పడమటి గూడెం తో పాటు వివిధ గ్రామాలు లో బీజేపీ కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో బిజెపి అభ్యర్థి మహబూబాబాద్ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ గెలుపు ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు కర్ణాకర్ మాట్లాడుతూ..బిజెపికి ఓటు వేసి బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.పడమటి గూడెం గ్రామం లో19.20 బూతులలో ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షుడు యాక సాయిలు, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలరాంనాయక్ గెలుపు ఖాయం

-ఏ బ్లాక్ ఇల్లందు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రావురి రామచంద్రయ్య

-ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై ముందుకు సాగాలి



తొలి అక్షరం/బయ్యారం,ఏప్రిల్28:మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ ఏ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఇల్లందు నియోజకవర్గం ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రావురి రాంచంద్రయ్య మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి పోరిక బాలరాంనాయక్ మే 13న జరగబోయే పార్లమెంట్ ఎలాక్షన్ లో పోరిక బలరాంనాయక్ గెలుపు ను ఆపటం ఎవరి తరం కాదని అలాగే కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలనీ అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై బలరాంనాయక్ ను అత్యధిక మెజార్టీ తో గెలుపించాలని ఆయన పేర్కొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు



తొలి అక్షరం/తిరుమలయపాలెం,ఏప్రిల్28:మండలంలోనితిమ్మక్కపేట గ్రామంలో సుంచు ఆశీర్వాదం-వెంకట్రవమ్మ ల కుమారుడి వివాహ వేడుకలో తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ పత్తి నాగేశ్వరావు ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల రమేష్ యూత్ కాంగ్రెస్ మండల నాయకులు నాగుల్ మీరాలి పాల్గొని నూతన వధూవరులు ప్రణబ్-శ్రావ్య లను ఆశీర్వదించారు.

# విద్యుత్ ప్రమాద నివారణ సదస్సు



### -హాజరైన మహబూబాబాద్ విద్యుత్ సూపరింటిండెంట్ ఇంజనీర్

**తొలి అక్షరం/కురవి,ఏప్రిల్28:** కురవి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో విద్యుత్ నివారణ సదస్సు జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జె. నరేష్ హాజరైనారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ జె. నరేష్ మాట్లాడుతూ..ఇంత ముందు జరిగిన విద్యుత్ ప్రమాదాలకు గల కారణాలను వివరిస్తూ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ప్రజెంటేషన్ రూపంలో తెలియ చెప్పారు.తద్వారా విద్యార్థులను తమ తల్లిదండ్రుల,బంధుమిత్రుల తోటి వారికి విద్యుత్ ప్రమాదాల గురించి అవగాహన కల్పించవలసిందిగా కోరారు.అలాగే విద్యుత్తును పొదుపుగా వాడేందుకు, విద్యుత్ వినియోగంపై తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా విద్యుత్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఎం సంతోష్,వైస్ ప్రిన్సిపాల్ వై.శోభారాణి,ఎస్ఎఓ.సంతోష్,డీఈలు శ్రీకాంత్,విజయ్,ఏడిఈ రమేష్,ఏఈ శారద,సబ్ ఇంజనీర్ రఫీయుద్దిన్,ఎస్ఎల్ఐ కేదారి,లైన్ ఇన్స్పెక్టర్ జంపి రావు, జెఎల్ఎమ్ సిద్ధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో యువ ఓటర్లు సత్తా చాటాలి



### -శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),ఏప్రిల్28:** పార్లమెంట్ ఎన్నికల్లో యువ ఓటర్లు సత్తా చాటాలని శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపత్యంలో పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గంలోని వివిధ మండలలా అధ్యక్షులు, సోషియల్ మీడియా కోఆర్డినేటర్ లతో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ....ప్రతి గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు,సోషియల్ కోఆర్డినేటర్ లు నాయకులు గడప గడపకు వెల్లి ఓటు అభ్యర్థించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ గెలుపులో మన పాత్ర చాలా కీలకం, అని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజేష్ యాదవ్,తొర్రూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్,పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ గౌడ్, పెద్దవంగర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ గౌడ్,కోడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకేష్,తొర్రూర్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, సోషియల్ మీడియా కోఆర్డినేటర్ లు సతీష్,వెంకన్న,ప్రదీప్,రోహీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ లో చేరికలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్28:** తొర్రూర్ పట్టణాని కి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కు చెందిన నాయకులు తూర్పాటి సాయి ముఖేష్.తూర్పాటి సారయ్య మెండీస్ అనుచరులు ఈ రోజు తొర్రూర్ మున్సిపల్ కౌన్సిలర్ కోలుపుల శంకర్ ఆధ్వర్యం లో బిజెపి తొర్రూర్ అర్బన్ అధ్యక్షులు రవిబాబు అధ్యక్షతన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ సమక్షం లో భారతీయ జనత పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భం గా సాయి ముఖేష్ మాట్లాడుతూ...రాబోయే పార్లమెంట్ ఎన్నికల లో భారతీయ జనత పార్టీ వరంగల్ అభ్యర్థి ఎ రమేష్ అన్న ని అఖండమైన మెజార్టీ తో గెలిపిస్తామని ఇంటింటి కి వెళ్లి బిజెపి అభివృద్ధి పలాల గురించి వివరిస్తూ బిజెపి గెలిస్తే నే దేశం పటిష్టం గా ఉంటుంది.బిజెపి దేశం కోసం ధర్మం కోసం పని చేస్తుంది చెబుతూ,నరేంద్ర మోడీ ని మూడవ సారి భారత ప్రధాని చేయడం లో వరంగల్ నుంచి కూడ బిజెపి ప్రాతి నిత్యం ఉండే లా ఆరూరి రమేష్ అన్న కి ఎంపి గా గెలిపించడం కోసం కృషి చేస్తామని చెప్పారు.బిజెపి లో చేరిన వారి లో.అల్లం బబ్లు.తూర్పాట్ అశోక్.చార్ల సతీష్ దేవ్.కల్యాణి సారయ్య సిరిపాటి ముఖేష్ పస్తం చందు. తదితరులు,ఆరూరి రమేష్ వారికి బిజెపి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించడం జరిగినది.అలిసేరి.రవిబాబు,బిజె పి తొర్రూర్ అర్బన్ మున్సిపల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఇక క్యాష్ కూడా డోర్ డెలివరీ.. ఏటీఎం వరకూ వెళ్లాల్సిన పనిలేదు.. పోస్టాఫీస్ నుంచి కొత్త సర్వీస్..

ఎందుకంటే కొన్ని చోట్ల ఈ డిజిటల్ లావాదేవీలు అందుబాటులో లేకపోయినా.. లేకపోతే అకస్మాత్తుగా సర్వర్ డౌన్ అయినా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో కొంత మొత్తం బ్యాంకు లేదా ఏటీఎం ద్వారా విత్ డ్రా చేసి ఇంట్లో ఉంచుతున్నారు. అయితే బ్యాంక్, ఏటీఎం వెళ్లలేని వృద్ధులు, దివ్యాంగుల పరిస్థితి ఏంటి? వారి ఎవరో ఒకరిపై ఆధారపడాల్సిన ఉంటుంది. ఈ క్రమంలో ఆ అవసరం లేకుండా డోర్ స్టెప్ బ్యాంకింగ్ ను ఇండియా పోస్ట్ తీసుకొచ్చింది.బ్యాంకింగ్ రంగం డిజిటల్ బాటలో వేగంగా ప్రయాణిస్తోంది. ఎక్కడ చూసినా క్యాష్ లెస్ లావాదేవీలు జరుగుతున్నాయి. అందరూ క్యూఆర్ కోడ్ ఆధారిత లావాదేవీలు జరుపుతున్నారు. అయినప్పటికీ కొంత నగదు చేతిలో ఉంచుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఎందుకంటే కొన్ని చోట్ల ఈ డిజిటల్ లావాదేవీలు అందుబాటులో లేకపోయినా.. లేకపోతే అకస్మాత్తుగా సర్వర్ డౌన్ అయినా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో కొంత మొత్తం బ్యాంకు లేదా ఏటీఎం ద్వారా విత్ డ్రా చేసి ఇంట్లో ఉంచుతున్నారు. అయితే బ్యాంక్, ఏటీఎం వెళ్లలేని వృద్ధులు, దివ్యాంగుల పరిస్థితి ఏంటి? వారి ఎవరో ఒకరిపై ఆధారపడాల్సిన ఉంటుంది. ఈ క్రమంలో ఆ అవసరం లేకుండా డోర్ స్టెప్ బ్యాంకింగ్ ను ఇండియా పోస్ట్ తీసుకొచ్చింది. పోస్టాఫీసు సాయంతో ఇంటి వద్ద నగదు విత్ డ్రా చేసుకొనే వెసులుబాటు కలుగుతోంది. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్(ఐపీపీబీ) ద్వారా ఇంటి వద్దే నగదు విత్ డ్రా చేసుకొనే అవకాశం ఉంటోంది. ఆధార్ ఆధారిత పేమెంట్(ఏఈపీఎస్) సేవ ద్వారా దీనిని అందిస్తోంది. ఈ నేపథ్యంలో ఆధార్ ఏనేబుల్ పేమెంట్ సర్వీస్(ఏఈపీఎస్) ద్వారా పోస్టాఫీసు అందించే ఈ డోర్ స్టెప్






బ్యాంకింగ్ సేవల గురించి తెలుసుకుందాం..ఆధార్ ఏనేబుల్డ్ పేమెంట్ సర్వీస్(ఏఈపీఎస్) అంటే ఆధార్ బయోమెట్రిక్ ద్వారా నిర్వహించే సర్వీస్. దీని సాయంతో బ్యాంకు ఖాతాను యాక్సెస్ చేయొచ్చు. బ్యాలెన్స్ వివరాలు, నగదు విత్ డ్రా, రెమిటెన్స్ లావాదేవీలు దీని సాయంతో నిర్వహించవచ్చు. చిన్న మొత్తాలను బ్యాంకుకు వెళ్లే అవసరం లేకుండా విత్ డ్రా చేయొచ్చు. అత్యవసర పరిస్థితులో.. బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇవి ఉపయోగపడతాయి.ఆధార్ ఆధారిత బ్యాంకింగ్ సేవలు అన్ని బ్యాంకుల్లోనూ అందుబాటులో ఉండదు. మీ ఖాతా ఉన్న బ్యాంకు కు ఏఈపీఎస్ సేవలందించే జాబితాలో ఉండాలి. అయితే దేశంలోని అన్ని ప్రధాన బ్యాంకుల్లోనూ ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. వ్యక్తుల బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ అయ్యి ఉండాలి. ఆ ఆధార్ మీ ఫోన్ నంబర్ కు లింక్ అయ్యి ఉండాలి. అప్పుడే ఈ తరహా లావాదేవీ సాధ్యమవుతుంది. డోర్ స్టెప్ లావాదేవి ఎంచుకున్నప్పుడు బయోమెట్రిక్ సాయంతో మీ నగదు తీసుకునే అవకాశం ఉంటుంది. డోర్ స్టెప్ సేవలను వినియోగించుకోవాలంటే కొంత రుసుము అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. గరిష్టంగా రూ. 10వేలు మాత్రమే విత్ డ్రా చేసేందుకు అనుమతి ఉంటుంది. మీరు ఈ సేవను వినియోగించుకోవాలంటే సర్వీస్ రిక్వెస్ట్ ఫారమ్ లో వివరాలు తప్పనిసరిగా పొందుపరచాల్సి ఉంటుంది.

## 40 క్వింటాలు రేషన్ బియ్యం పట్టివేత



**తొలి అక్షరం/పినపాక,ఏప్రిల్28:** ఆదివారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో మణుగూరుల ప్రాంతంలోనీ గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియాలో సీఐ సతీష్ కుమార్ తన సిబ్బంది తో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానంగా ఉన్న అశోక్ లేలాండ్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 40 కింటాల బియ్యంను స్వాధీనం చేసుకొని పిఎస్ కు తరలించి,పట్టుకున్న రేషన్ బియ్యాన్ని తదుపరి చర్యల నిమిత్తం సివిల్ సప్లై అధికారులకు సమాచారం తెలియజేశారు.

## అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న ద్విచక్ర వాహనం

### -తమ్ముడు మృతి అన్నకు గాయాలు



**తొలి అక్షరం/పినపాక,ఏప్రిల్28:** మణుగూరు మండలం విజయనగరం గ్రామానికి చెందిన బిజ్జా రమేష్,సోదరుడు కృష్ణ ఇద్దరు సొంత అన్నదమ్ములు వారు విజయనగరం నుండి కరకగూడెం వెళ్తుండగా కలవల నాగారం సమీపంలో మూలములపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో చెట్టుకి ఢీకొన్నది.తమ్ముడు బిజ్జా రమేష్ మృతి చెందాడు.అన్నయ్య బిజ్జా కృష్ణ గాయాలతో ఉండగా స్థానిక గ్రామస్తులు సమాచారం మేరకు 108 వాహనం ద్వారా మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.సమాచారం మేరకు పోలీస్ డిపార్ట్మెంట్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ రాములమ్మ భౌతికాయానికి పలువురు నివాళులు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్28:** మండలంలోని కొక్కిరేణి గ్రామ మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల.రాములమ్మ 70 సంవత్సరాలు ఆదివారం మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న మద్దులపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బత్తుల.రవికుమార్,కో ఆప్షన్ సభ్యులు షేక్ సైఫుద్దీన్, కొక్కిరేణి ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్ తాళ్లచెరువు ఎంపీటీసీ చుంచు.వెంకటేశ్వర్లు,మద్దులపల్లి ఎంపీటీసీ గొడ్డుగొర్ల.వెంకటేశ్వర్లు,మాజీ ఉప సర్పంచ్ సిరిగద్దె.ఉపేందర్,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చావా వేంకటేశ్వర రావు,కర్నాటి రాజేంద్ర ప్రసాద్, రాములమ్మ భౌతికయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ప్రతి రైలు లో సాధారణ భోగీల ను ఐదు కు పెంచాలి

### -ప్రధానమంత్రి దివ్య సన్నిధి కి దేశ వ్యాప్త కోటి ఉత్తరాల గాంధేయ మార్గం లో విజ్ఞప్తి

### బీరైలు లో ఐదు సాధారణ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ డా. పరికిపండ్ల అశోక్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)ఏప్రిల్28:** ప్రతి రైలు లో సాధారణ భోగీ ల సంఖ్యను ఐదు కు పెంచాలని ఐదు సాధారణ భోగీల సాధన సమితి డిమాండ్ చేసింది.ఈ మేరకు సాధన సమితి జాతీయ కన్వీనర్ డా.పరికిపండ్ల అశోక్ దేశ వ్యాప్త ఉద్యమ కార్యక్రమములో భాగంగా తొర్రూర్ డివిజన్ కేంద్రం లో సాధన కమిటీ కోర్ కమిటీ సభ్యుడు వన్నాల సాగర్ ఆధ్వర్యం లో కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదు సాధారణ భోగీ ల సాధన కోసం ప్రధానమంత్రి కి దేశ వ్యాప్తం గా కోటి ఉత్తరాల గాంధీ మార్గం లో ఉద్యమాన్ని వివిధ ప్రాంతాల లో ప్రజల ను చైతన్యం చేస్తూ నిర్వహిస్తున్నట్లు తెలియ చేశారు.ప్రతి రోజు దేశ వ్యాప్తం గా సుమారు 30 కోట్ల మంది రైళ్ల ద్వార ప్రయాణిస్తున్నట్లు అనధికార అంచన ఉండ గా, ఈ ప్రయాణం లో జనరల్ బోగీల లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయ నీయం గా ఆగమ్య గోచరం గా ఉంటుందని,సీట్లు తక్కువ గా ఉండటం,బోగీల లో స్థలం లేక పోవడం,తొక్కిసలాటలు,గాయాలు, కొన్ని సందర్భాల లో తీవ్ర గాయాలై చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలు కూడ ఉన్నాయని ముఖ్య అతిథి గా పాల్గొన్న డా.అశోక్ పరికిపండ్ల ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంశాన్ని భారత దేశం లోని ప్రతి ఒక్కరు ఒక సామాజిక బాధ్యత గా టు,ది ప్రైమ్ మినిస్టర్,ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్,152 సౌత్ బ్లాక్,రైసినా,హిల్స్,న్యూఢిల్లీ-110011.చిరునామాకు మన బాధ ను,డిమాండ్ ను అభిప్రాయాల్ని తెలుపుతూ ఉత్తరం వ్రాసి పంపాలని కోరారు.ఈ కార్యక్రమం లో పుర ప్రముఖులు సీనియర్ సిటిజన్స్ ఉత్తరాలు వ్రాసి పోస్ట్ డబ్బా లో వేశారు.కార్యక్రమం లో వంగా అమరేందర్ చంద రాజు లాడెన్ వెంకన్న,సుంకా సందీప్, బొమ్మడి రమేష్, శ్రీనివాస్,రామయ్య,సునిల్ నాయక్ తదితరులు సుమారు 200 మంది ఉత్తరాలు వ్రాసి పోస్ట్ డబ్బా లో వేశారు.

## ఉగ్రవాదంపై సరళ వైఖరి వారి అభిమతం మమతపై నడ్డా ఆరోపణ

**బహరాంపూర్ (పశ్చిమ బెంగాల్) :** 'ఉగ్రవాదంపై సరళంగా వ్యవహరించే' ప్రభుత్వం కేంద్రంలో ఉండాలని తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) అధ్యక్షురాలు మమతా బెనర్జీ కోరుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ (బిజెపి) అధ్యక్షుడు జెపి నడ్డా ఆదివారం ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో ఒక ఎన్నికల ర్యాలీలో నడ్డా ప్రసంగిస్తూ, మమతా బెనర్జీ సారథ్యంలోని టిఎంసి ప్రభుత్వం అవినీతి, దోపిడీ, బుజ్జగింపు, వివక్షలకు పేరొందిందని అన్నారు. 'మేము 'మజ్బూత్ సర్కార్' గురించి మాట్లాడుతుంటాం.కానీ మమతా బెనర్జీ 'మజ్బూర్ సర్కార్'ను కోరుకుంటున్నారు. బుజ్జగింపు, అవినీతి, వివక్షపై విశ్వాసం ఉన్న, ఉగ్రవాదులపై సరళ స్వభావం ఉన్న ప్రభుత్వం ఢిల్లీలో ఉండాలని ఆమె వాంఛిస్తున్నారు. చొరబాటుదారుల పట్ల సుముఖంగా ఉండే, సిఎఎను వ్యతిరేకించే ఆమె బుజ్జగింపు రాజకీయాలను మేము వ్యతిరేకిస్తున్నాం. ఆమె ప్రభుత్వానికి ఉగ్రవాదులపై సానుభూతి ఉంది' అని కూడా నడ్డా ఆరోపించారు.

## ఎడిటోరియల్

# విలువైనది జీవితం

ప్రతి మనిషి జీవితంలో చాలా చేయాలనుకుంటాడు. చివరకు ఏవో కొన్ని మాత్రమే చేయగలుగుతాడు. అది కూడా సంపూర్ణంగా చేయలేకపోవచ్చును కూడా. అందరూ అష్టావధానం చేయలేరు. అలాగని చేయలేనంత మాత్రాన వారు అసమర్థులు కారు. పట్టుదల, కృషి వుంటే సామాన్యులు కూడా అద్భుతాలు చేయగలుగుతారు. గొప్పగొప్ప శాస్త్రవేత్తలుగా ప్రపంచ ఖ్యాతి పొందినవారిలో కొందరు బాల్యంలో చదువులో అంతగా రాణించనివారే. 'మనిషై పుట్టినవాడు కారాదు మట్టిబొమ్మ/ పట్టుదలే వుంటే కాగలడు మరో బ్రహ్మ' అంటాడో సినీకవి. ఐన్‌స్టీన్‌కు మొదట్లో మాట్లాడటం కష్టంగా వుండేది. చదువులోనూ అంతగా రాణించలేకపోయేవాడు. తన 16 ఏళ్ల వయసులో స్విస్ ఫెడరల్ పాలిటెక్నిక్ స్కూల్లో జరిగిన ప్రవేశ పరీక్షల్లో ఫెయిల్ అయ్యాడు. ఆ తర్వాత అదే ఐన్‌స్టీన్ భౌతికశాస్త్రంలో చేసిన కృషికి గాను నోబెల్ బహుమతి అందుకున్నాడు. యాపిల్ కంప్యూటర్ సృష్టికర్త స్టీవ్‌జాబ్స్ కూడా కళాశాలలో అట్టడుగు విద్యార్థే. అంతెందుకు ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ దేవుడు అంటూ నీరాజనాలు అందుకున్న సచిన్ టెండుల్కర్ చదివింది కేవలం 12వ తరగతి వరకే. తనకు ఇష్టమైన క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకుని అందులో ఎదిగాడు. 'చదువు ప్రతిభను రాణింపజేసే ఒక సాధనమే కానీ, దానికి కారణమూకాదు, ఫలితమున్నూకాదు' అంటారు శ్రీపాద. చదువు ఆ వ్యక్తిలోని సృజనాత్మకతను, నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా వుండాలి.

మన దేశంలో చాలామంది తమ పిల్లలు ఇంజనీరింగ్ లేదా మెడికల్ కోర్సుల్లో సీటు సంపాదించడం ప్రతిష్టగా భావిస్తారు. ఎలాగైనాసరే. ర్యాంకులు కొట్టాలన్న పోటీ వాతావరణంలో నవతరం ఒత్తిడికి లోనవుతోంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శిక్షణా సంస్థల ఒత్తిళ్లు, ఆశల భారాన్ని తట్టుకోలేని విద్యాకుసుమాలు అర్థాంతరంగా నేలరాలుతున్నాయి. గత పదేళ్లుగా తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. దేశంలో ప్రతి 42 నిమిషాలకు ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దీనికి ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌లే కారణం. తాజాగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆరుగురు విద్యార్థులు ఇంటర్మీడియెట్ ఫెయిల్ కావడంతో మనస్తాపం చెంది బలవంతాన ప్రాణాలు తీసుకున్నారు. ధనార్జనే లక్ష్యంగా గల కార్పొరేట్ విద్యాసంస్థలు సృష్టించే కృత్రిమ పోటీ- ర్యాంకుల వెంట పరుగు తీయించడం వంటివి అనర్థదాయకం. ఇలాంటి ధోరణులను ప్రభుత్వాలు అనుమతించరాదు. కాని పాలకులకు అటువంటి చిత్తశుద్ధి కరువవుతోంది. భారతదేశం యువ విజ్ఞాన నిధి. అత్యధిక యువ సంపద కలిగిన దేశం మనది. '2040 నాటికి మన దేశ జనాభాలో 59శాతం మంది యువతే వుంటారని' ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్ట్ వెల్లడించింది. 2012 నుండి, భారతదేశంలో ప్రతి సంవత్సరం విద్యార్థుల ఆత్మహత్యల కేసులు 2.3శాతం పెరుగుతున్నాయి, మనం ఎవరిని నిందించాలి? తల్లిదండ్రులనా? ప్రభుత్వాలనా? గ్లోబలైజేషన్ ఊబిలో కూరుకుపోయిన విద్యావ్యవస్థలోని కార్పొరేట్ పోటీనా? గొంతులు కోసుకునే అసలు దోషి ప్రభుత్వం అదుపులేని కార్పొరేట్ విద్యావ్యవస్థేనన్నది నిస్సందేహం. తప్పు ఎవరిదైనా బలిపోతున్నది మాత్రం యువశక్తి. ఈ యువశక్తిని కాపాడుకొని, దేశాభివృద్ధిలో పాలుపంచుకునేలా చేసే బాధ్యత ప్రభుత్వాలది. మార్కులు, ర్యాంకులే సర్వస్వం కాదు. అంతకంటే విలువైనది జీవితం. చదువు విజ్ఞానాన్ని పెంచుకోవడానికి మానసిక వికాసాన్ని పెంపొందించుకోడానికి దోహదపడాలి. 'విద్యార్థులలో నేర్చుకోవాలన్న ధ్యాస రేకెత్తించకుండా ఉపాధ్యాయుడు బోధించడానికి ప్రయత్నించడం. చల్లని ఇనుముపై సమ్మెట వేయటం వంటిది' అంటారు హొరెస్‌మాన్.

# ఊపు తగ్గిన బిజెపి.. ఉన్మాద వ్యూహాలు



ప్రధానమంత్రి, బిజెపి సర్వాధినేత నరేంద్ర మోడీ ఇటీవల మాట్లాడే మాటలు ఆయన రాజ్యాంగ రీత్యా నిర్వహిస్తున్న బాధ్యతలకే గాక రాజకీయంగా ఆ పార్టీ పరిధిని కూడా మించిపోతున్నాయి. అసలు ఒక పార్టీగా గానీ ఒక ప్రభుత్వాధినేతగా గానీ ఆయన అవన్నీ మాట్లాడవలసిన అగత్యం లేకపోగా రాజ్యాంగం కనీసంగా తెలిసిన వారైనా జీర్ణించుకోలేని పరిస్థితి. నిజానికి మొదటి దశ పోలింగ్ సరళి మింగుడుపడకే మోడీ ఏదేదో మాట్లాడుతున్నారని దేశంలో రాజకీయ చర్చను ఎక్కడికో తీసుకుపోజూస్తున్నారని పరిశీలకులు, మీడియా మొత్తంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విషయంలో బిజెపి అనుకూలమైన వారు కూడా ఆశ్చర్యాన్ని దిగమింగి ఏదోవిధంగా సమర్థించేందుకు తంటాలు పడుతున్నారు. రెండో విడత పోలింగ్ కూడా అందుకు పెద్ద భిన్నంగా లేదని సమాచారం. కాబట్టి మోడీ విద్దూర వాక్కులు విజృంభించడమే గానీ తగ్గుముఖం పట్టక పోవచ్చు. దీని ద్వారా ఆయన ఆశించే ప్రయోజనాలు రెండు: ఒకటి అలవాటైన మత రాజకీయాలను రగిలించడం, రెండోది తలా తోక లేని ఆరోపణలతో ప్రజలను అయోమయానికి గురిచేయడం. మొదట ఆయన రాజస్థాన్‌లోని బాన్స్‌వారాలో ప్రసంగించారు. కాంగ్రెస్ గెలిస్తే మీ ఆస్తిపాస్తులు తీసుకుని ముస్లింలకు ఇచ్చేస్తుందని భయపెట్టారు (దానిపై ప్రజాశక్తిలో ఇప్పటికే పలు వ్యాఖ్యలు వచ్చాయి). అది కాస్త బెడిసి కొట్టడంతో మొత్తం ఆస్తులకే ఎసరు పెడతారని కొత్తపాట అందుకున్నారు. ఇందుకు మద్దతుగా ఒకప్పటి ఆ పార్టీ సలహాదారు శ్యామ్ పిట్రోడా ఎప్పుడో చేసిన ఒక వ్యాఖ్యను తీసుకొచ్చారు. బాగా ధనాఢ్యులైన వారు ఆస్తిని వారసులకు అప్పగించి చనిపోతే వారి మరణానంతరం వారసత్వ పన్ను వేయొచ్చుననేది ఆయన ప్రస్తావించిన అంశం. అమెరికాలో 45 శాతం, జపాన్‌లోనైతే ఏకంగా 55 శాతం వున్న ఈ పన్ను మొత్తాన్ని ఆస్తి విలువ నుంచి మినహాయించుకుని ఇవ్వాలనేది ఆ చట్టాల సారాంశం. భారత దేశంలో అలాంటి చట్టం లేదు గానీ ఆర్థిక సమానత్వం, సమాజ ప్రయోజనాల కోసం ఆస్తిని తీసుకోవడం వంటి అంశాలు రాజ్యాంగ ఆదేశిక సూత్రాల్లోని 39(బి) పరిధిలోవి. దాని అమలుకు సంబంధించిందే 31(సి) యజమాని లేని ఆస్తులను లేదా అవసరమైన వాటిని తీసుకోవడానికి అవకాశమిస్తున్న మాట నిజం. ఇందుకు భిన్నంగా ప్రైవేటు ఆస్తికి 19వ అధికరణం రక్షణనిస్తుంది. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ యుగంలో ఇవన్నీ తెర వెనక్కుపోయిన మాట నిజమేగాని మౌలికంగా ఆ భావన తప్పు కాదు. రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయాకరణ వంటి సందర్భాలలో ఈ రెంటికీ మధ్యనే చర్చ జరిగింది.

### ఎందుకీ ప్రచారాలు? కోర్టులేమన్నాయి?

కమ్యూనిస్టు ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్నప్పుడు దాన్ని దెబ్బ తీయడం కోసం ఆస్తులు లాగేసుకుంటారని పెద్ద ఎత్తున ప్రచారం చేశాయి ప్రగతి నిరోధక శక్తులు. ఇందిరా గాంధీ కాస్త భూసంస్కరణలంటూ హడావుడి చేసిన సమయంలోనూ వీరంతా ఇదే విధంగా గగ్గోలు పెట్టారు. వాస్తవానికి ఇప్పుడున్న అంతర్జాతీయ పరిస్థితిలో ప్రజల ఆస్తులు ప్రభుత్వాలే ప్రైవేటు పరం చేయడం పరిపాటిగా మారింది. మోడీ హయాంలోనే పెట్టుబడుల ఉపసంహరణ మంత్రంగా మారింది. ఇదే విశాఖ ఉక్కు వరకూ పాకింది. దానిపై ప్రజాందోళనకు కేంద్రం స్పందించడం లేదు కూడా. ఈ విధంగా ప్రభుత్వ ఆస్తులు ప్రవేటు పరం చేయడంలో ముందున్న మోడీ వ్యక్తిగత ఆస్తులకేదో ముప్పు దాపురిస్తుందని భయపెట్టడం వంచనాశిల్పం మాత్రమే! హిందూ ముస్లిం తేడా లేకుండా మిగిలిన వారిని కూడా హడలగొట్టడంలో ఆయన ఆలోచన ఏమిటో వేరే చెప్పనక్కరలేదు. ఆసక్తికరం ఏమంటే ఈ సమయంలోనే సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ నాయకత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ సమస్య చేపట్టింది. ముంబయి ప్రాపర్టీ ఓనర్స్ అసోసియేషన్ ఎప్పుడో వేసిన ఒక పిటిషన్‌ను దుమ్ము దులిపి తీసింది. ప్రజా ప్రయోజనాల కోసం ప్రైవేటు ఆస్తిని తీసుకోవడం ఆదేశిక సూత్రాల్లోని 39(బి) సారాంశం. ధర్మాసనంలోని జస్టిస్ నాగరత్న దీనిపై కీలక వ్యాఖ్యలే చేశారు. సరళీకరణ యుగంలో ప్రైవేటీకరణకు ఇది విరుద్ధం కదా అని అడిగారు. తాను మార్క్సిస్టుల తరహాలో ఆస్తి పంపిణీ గురించి చెప్పడం లేదనీ, అయితే ఈ అంశానికి ప్రాధాన్యత వుంటుందని ఆయనన్నారు. దీనిపై ఇది చివరకు ఏ దిశలో పయనించేదీ ఓపిగ్గా వేచి చూడవలసిందే. కానీ మోడీ మాత్రం ఈలోగానే ఏదో జరిగిపోతుందనీ అందరి ఆస్తి పోతుందని గగ్గోలు పెడుతున్నారు. శ్యామ్ పిట్రోడా ఇతర వీడియోలు కూడా తవ్వి తీస్తున్నారు. ఇంతా చేసి పిట్రోడా ఇప్పుడేమీ కాంగ్రెస్‌తో లేరు. అసలు క్రియాశీల రాజకీయవేత్తా కాదు. అయినా బిజెపికి జనాన్ని కంగారు పెట్టే ఏదో అంశం కావాలి కదా!

### సకల వర్గాల్లో ఆందోళన

ఆస్తిక వాదమంతా తమదేనని మత రాజకీయాలు నడిపే బిజెపి ఆస్తి విషయాల వైపు రావడం యాదృచ్ఛికమేమీ కాదు. అంతెందుకు? ముస్లింలకు ఆస్తి ఇస్తారంటూ మొదటి రోజు చెప్పిన మోడీ దానిపై విమర్శలు వచ్చాక కూడా మార్చుకోకపోగా హనుమాన్ జయంతి రోజున హనుమాన్ చాలీసా చదవనివ్వడం లేదని కొత్త ఆరోపణ చేశారు. ఇక్కడో విశేషం వుంది. నరేంద్ర మోడీని 'నమో' అంటుంటారు భక్తులు. నిజానికి నమో నమ:శివాయ అనేది శివభక్తులు వాడేది. కానీ కాశీలో పోటీచేసి గెలిచిన మోడీకే ఆ విశేషం తగిలించేశారు. అలాగే హనుమాన్ చాలీసా తరహాలో మోడీ చాలీసా కూడా రచించారు! ఆయన వ్యక్తి ఆరాధన అంత ఎత్తుకు తీసుకుపోవడం సంఘ పరివార్ వ్యూహంలో భాగమే. అయితే రాను రాను ఈ ప్రభ మసకబారిందని వారు గ్రహించక తప్పలేదు. మరే సమస్య లేనట్టు మోడీ పేరే ఊపేస్తుందన్న భావం కరిగిపోయింది. మతాన్ని, రాజకీయాలను కలిపే పాత పాచికలూ పారడం లేదు. స్థానిక నాయకులెవరైనా జాతీయంగా మోడీ సరిపోతాడన్న ప్రచారం కర్ణాటక నుంచి చాలా చోట్ల వీగిపోయింది. అనేక అంశాలలో కేంద్ర నిరంకుశత్వం వారి గడపలను తాకింది. ఈ సమయంలో మోడీ సభలకు, చిట్కాలకు అసలు స్పందన తగ్గిపోతున్నది. వివిధ పార్టీల కీలక నాయకులను అసలు బిజెపిలోనే స్థానికంగా పట్టు కలిగిన నేతలను కూడా తోసిరాజన్న మోడీ ధోరణిని వారు ఆమోదించలేకపోతున్నారు. చాలా సర్వేలలో సంకేతాలు వచ్చినట్టు నిరుద్యోగం, ధరల పెరుగుదల, దారిద్ర్యం వంటివి వారిని ఎంతగానో కలవర పరుస్తున్నాయి.

వ్యవసాయ రంగానికి మరో సమస్య. మీడియా, విద్యాలయాలు, మేధావి వర్గాలు, స్వచ్ఛంద సంస్థలు, న్యాయవ్యవస్థ, కవులు, రచయితలు, ఆఖరుకు సినిమా రంగం కూడా మోడీ హయాంలో ముదిరిపోయిన ఏకపక్ష ఆధిపత్యానికి గురికాక తప్పలేదు. రాజకీయ సేవలో మతాన్ని వాడుకోవడం కోసం మోడీ మతాచార్య పాత్రనూ తనే లాగేసుకోవడంతో అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ట ఒక వివాదంగా మారింది. ఇక ఆరుగాలం శ్రమ పడే రైతుల ఆగ్రహావేదనలు ఆందోళనగా ప్రజ్వరిల్లి దేశాన్ని ప్రతిష్టంభనకు గురిచేశాయి. ఈ సమయంలో కాశ్మీర్ 370, సరిహద్దులలో ఉద్రిక్తతలు, సర్జికల్ స్ట్రయిక్స్ వంటి ఊపునిచ్చే వాతావరణం మారుతున్నది. మోడీని త్రీడీలో చూపిన ప్రచార పోర కూడా కరిగిపోతున్న దశ. అన్ని చోట్లా అన్ని సందర్భాల్లో అన్ని వేదికల్లో ఆయనే ప్రత్యక్షమై ప్రబోధకుడుగా ప్రభవించడం, ప్రజలు ఆమోదించడం బాగా తగ్గింది.

బిజెపిలోనూ సంప్రదాయ నాయకత్వం శ్రేణులు ఎదురు తిరగడం మొదలుపెట్టారు. ఎ.పి, తెలంగాణలలోనే బిజెపి శిబిరాలు గమనిస్తే వాస్తవం తెలుస్తుంది. ఆ పార్టీ పెద్ద శక్తిగా లేని చోట్లనే ఇలా వుంటే ఒక పునాది గల చోట్ల నాయకులు, సీనియర్ కార్యకర్తలు, అభిమానులు ఎలా స్పందిస్తారో తేలిగ్గా ఊహించవచ్చు. రెండు సార్లు మూడు సార్లు ముఖ్యమంత్రులైన వారితో సహా బడిపిల్లల్లా బందిఖానాలకు పంపిస్తుంటే ఎన్నుకున్న ప్రజల్లోనూ ప్రతికూలత రావడం సహజం. ఇక ఆయనను ఆశ్రయించుకున్న వర్గాలేమో అదానీ అయినా, రామదేవ్ బాబా అయినా రకరకాలుగా దొరికిపోతున్న దశ. మోడీపై మోహం మొత్తడమేగాక నిరాసక్తత, నిరసన కూడా పెరగడానికి ఇవన్నీ కారణమైనాయి.

### చంద్రబాబు వింత లెక్కలు

విచిత్రమేమంటే ఇలాంటి దశలోనే ఎ.పిలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పవన్ కళ్యాణ్ వెంటబడి మరీ ఎన్‌డిఎగా పొత్తు కుదర్చుకున్నారు. అది ఎంత అస్తవ్యస్తంగా నడుస్తున్నదీ అనుదినం చూస్తున్నాం. ఆ పార్టీ కీలక నేతలే కలసిరావడం లేదంటే అదేదో రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పైన కోపమే కాదు. మోడీ పైనా నిరసనే. కాకుంటే ఈ సమయంలోనూ మోడీని దార్శనికుడుగా పొగడ్డం చంద్రబాబుకే చెల్లింది. తాజాగా ఇంటర్వ్యూలో ఆర్ణబ్ గోస్వామి మోడీతో ఎందుకు పొత్తు పెట్టుకున్నారని అడిగినప్పుడు దేశ ఉజ్వల భవిష్యత్తు కోసమని ఆయన జవాబివ్వడం నవ్వు తెప్పిస్తుంది. బిజెపితో పొత్తు టిడిపికి నష్టమని ఆ పార్టీ వారే భయపడుతుంటే ముఖ్యమంత్రి జగన్‌ను ఓడించడానికి అవసరమైందని చంద్రబాబు సమర్థించుకున్నారు. అంతకంటే కూడా ఎన్నికల ఫలితాలపై అంచనా అడిగితే 400 స్థానాలపైన వస్తాయని బాబు చెప్పడం అవాస్తవికతకు పరాకాష్ట. పురందేశ్వరి కూడా తమ పొత్తు పార్టీలో కొందరికి ఇష్టం లేదని ఇంటర్వ్యూలలో చెప్పడం గమనించగలం. బిజెపికి పూర్తి మెజార్టీ రాకూడదని కోరుతున్నానని జగన్ పదేపదే అనడంలో ఉద్దేశం స్పష్టమే. స్వంతంగా మెజార్టీ రాకున్నా ఇలాంటి వారందరితో కలసి పాలన చేద్దామన్నది మోడీ వ్యూహం. అందుకే పెద్ద ప్రయోజనం లేదని తెలిసినా టిడిపితో చేతులు కలిపి వైసీపీతోనూ సాన్నిహిత్యం కొనసాగిస్తున్నారు. బిజెపి, టిడిపి నేతలు అవలీలగా అటూ ఇటూ మారి కండువాలు మార్చుకుంటున్నారు. రాజకీయాలకు దూరంగా వున్నామంటూ వచ్చిన చిరంజీవి వంటి మెగాస్టార్లు బిజెపితో పొత్తు మంచిదని కితాబులిస్తున్నారు.

తెలంగాణలోనూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని శాపనార్థాలు పెడుతూ పరోక్షంగా బిజెపి ప్రయోజనం నెరవేరుస్తున్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నోటా అదే పాట వినిపిస్తున్నది. తెలుగు నేలపై కాషాయ రాజకీయ క్రీడలను ఈ పరిణామాలే స్పష్టం చేస్తాయి. అయితే స్వతహాగా ఆ పార్టీ ఇక్కడేదో దూసుకొస్తుందనేది కల మాత్రమే. బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య నాటకం నడపాలని చూసిన బిజెపి పథకాలు కూడా వేగంగానే తేలిపోయాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనివార్యంగా బిజెపిపైనా తీవ్రంగా స్పందించక తప్పలేదు. ఎ.పి లో పవన్, చంద్రబాబు పొత్తు పెట్టుకున్నా, తెలంగాణ నేతలు ఊగిసలాడినా వ్యతిరేకత తగ్గకపోవడం పరిస్థితికి ప్రతిబింబమే.

ఇప్పుడు బిజెపికి 300-400 స్థానాల పాట ఎవరూ పాడటం లేదు. కులమతాలను, కుటుంబాలను, ఆర్థిక సాంస్కృతిక వ్యవహారాలను ఆందోళనకు గురిచేస్తే తప్ప గట్టెక్కలేమని మోడీనే గుర్తిస్తున్న స్థితి రెండో దశలోనే కనిపిస్తున్నది. ఇందుకు సంబంధించిన సీట్ల వివరాలు, గత నేపథ్యాలు కూడా అందుబాటులో వున్నాయి. మతతత్వ ప్రమాదాన్ని తక్కువ అంచనా వేయకూడదని ప్రజలుకూడా గ్రహిస్తున్నారా అనే ప్రశ్నకు ఈ పరిణామాలు ఆస్కారమిస్తున్నాయి. దానిపై పోరాటం పెంచడానికి ఇదే సమయమనీ గుర్తు చేస్తున్నాయి.

# ప్రజాస్వామ్యానికి ఊపిరి వామపక్షాలే

%మనం ఇప్పుడు సాధారణ ఎన్నికల ముంగిట్లో వున్నాం. ఈ ఎన్నికల ప్రచార సరళిని చూస్తే చాలు! ప్రజల కోసం పని చేస్తున్నది ఎవరు? మతం కార్డుతో ప్రజల మధ్య చీలికలు తెచ్చి ఓట్లు కొల్లగొట్టాలనుకుంటున్నది ఎవరు? అనేది అర్థమౌతుంది. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, సమాఖ్య విధానానికి ప్రమాదం పొంచి వున్న నేటి పరిస్థితుల్లో సిపిఎంను, వామపక్షాలను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది. 2004 పార్లమెంటు ఎన్నికలలో బిజెపి పరాజయం పాలైంది. ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ తగిన మెజారిటీని పొందలేకపోయింది. 61 మంది ఎంపీలతో వామపక్షాలు, 44 మంది ఎంపీలతో సిపిఎం పెద్ద శక్తిగా అవతరించింది. కనీస ఉమ్మడి కార్యక్రమం అమలుకు అంగీకరించేట్లయితే అనే షరతుతో ప్రభుత్వ ఏర్పాటుకు వామపక్షాలు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చాయి. అందుకు కాంగ్రెస్ అంగీకరించి డా. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ప్రభుత్వం ఏర్పడింది. ఆ విధంగా కనీస ఉమ్మడి కార్యక్రమం కారణంగా భారతదేశంలోని వివిధ వర్గాల ప్రజలు ప్రయోజనం పొందారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ) ఉద్యోగ హక్కు ప్రాథమిక హక్కులలో లేనప్పటికీ అమలులోకి వచ్చింది. కరోనా సమయంలో దేశం అకస్మాత్తుగా కఠినమైన లాక్‌డౌన్‌లోకి నెట్టబడినప్పుడు గ్రామీణ, వలస కార్మికులను ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ కొంత వరకు కాపాడింది. ఈ రోజు కూడా గ్రామీణ పేదలకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంది. (అదే సమయంలో సమాచార హక్కు చట్టం కూడా రూపొందించబడింది. ఫలితంగా వివిధ మంత్రిత్వ శాఖలతో సహా ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన సమాచారాన్ని నేడు పొందగలుగుతున్నారు. విద్యా హక్కు చట్టం, జాతీయ ఆరోగ్య మిషన్, భూసేకరణ చట్టం కూడా కనీస ఉమ్మడి కార్యక్రమ ఫలాలే. అసంఘటిత రంగ కార్మికులు మొత్తం కార్మికులలో 92 శాతం మంది వున్నారు. వారికి ఎటువంటి చట్టబద్ధమైన ప్రయోజనాలు లేకుండా పనిచేస్తున్నారు. అసంఘటిత రంగ కార్మికుల కోసం డాక్టర్ అర్జున్‌సేన్ గుప్తా నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం అత్యంత ముఖ్యమైనది. అసంఘటిత రంగ కార్మికుల స్థితిగతులను విశ్లేషించిన ఆ కమిటీ జాతీయ సాంఘిక భద్రతా పథకానికి సిఫార్సు చేసింది. అలాగే జాతీయ స్థాయి కనీస వేతనం, అసంఘటిత రంగ కార్మికులకు జాతీయ నిధికి కూడా సిఫార్సు చేసింది. అంతేకాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతలను కూడా ఆ కమిటీ నొక్కి చెప్పింది. రవాణా కార్మికుల విషయానికొస్తే, వారి సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారానికి తగిన సిఫారసుల కోసం వి.వి.గిరి నేషనల్ లేబర్ ఇన్‌స్టిట్యూట్‌కి ప్రభుత్వం అప్పగించింది. అసంఘటిత రంగ రవాణా కార్మికులకు సామాజిక సంక్షేమ చట్టం చేయాలని వి.వి. గిరి నేషనల్ లేబర్ ఇన్‌స్టిట్యూట్ సిఫారసు చేసింది. ఇది అత్యంత ప్రాధాన్యత కలిగినది. కానీ తరువాత రాజకీయ పరిస్థితు లలో వచ్చిన మార్పు కారణంగా ఆ సిఫారసు మరుగున పడింది. ప్రభుత్వ రంగ పరిశ్రమలను యథేచ్ఛగా విక్రయించడం, మూసివేయడానికి అడ్డుకట్ట వేయబడింది. ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ధరణకు కొన్ని నిర్దిష్ట చర్యలు తీసుకోబడ్డాయి. పార్లమెంటులో వామపక్షాలు ఒక బలమైన శక్తిగా వుండడం వల్ల సమాజంలోని వివిధ వర్గాలు ప్రయోజనం పొందాయి. ఈ పదేళ్ల మోడీ పాలనలో ఇవన్నీ దాడికి గురవుతున్నాయి. సెక్యులరిజం, రాజ్యాంగం, అన్ని ఇతర సంస్థలు దాడికి గురవుతున్నాయి. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎకి కేటాయింపులు తగ్గాయి. పని దినాల సంఖ్య కూడా తగ్గింది. ఆర్‌టిఐ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నాలు మొదలైనాయి. నూతన విద్యా విధానం (ఎన్.ఇ.పి) పేద వర్గాలను ఉన్నత చదువులకు దూరం చేస్తున్నది. 26 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్లను ప్రభుత్వం తెచ్చింది. లేబర్ కోడ్లు అమలులోకి వస్తే కార్మికులు బానిసత్వంలోకి నెట్టబడతారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్దాక్షిణ్యంగా అమ్మివేయడం నేటి ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. "ప్రభుత్వ రంగం పుట్టింది చావడానికే"నని గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బహిరంగంగా చెప్పారు. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ పథకం ద్వారా జాతీయ ఆస్తులను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారు. నిరుద్యోగం గరిష్ట స్థాయికి చేరుకుంది. రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితులు తీసుకొచ్చారు. మొత్తంమీద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ శతకోటీశ్వరుల సంఖ్య పెరిగింది. వారి సంపద అనేక రెట్లు పెరిగింది. ఎలక్టోరల్ బాండ్ల సమస్యపై సుప్రీంకోర్టు తీర్పు దేశాన్ని కుదిపివేసింది. విస్మయపరిచే వార్తలు, విశ్లేషణలు వస్తున్నాయి. తన ప్రయోజనాల కోసం బిజెపి ఎలక్టోరల్ బాండ్లను ఏ విధంగా ఉపయోగించుకుందనే విషయమై అనేకానేక కథనాలు వస్తున్నాయి. ఇ.డి, సిబిఐ, ఆదాయపు పన్ను శాఖల దాడులను ఎదుర్కొన్న కంపెనీలను ఎన్నికల బాండ్లు ఇచ్చిన తర్వాత విడిచిపెట్టారు. కొన్ని కంపెనీలు భారీ కాంట్రాక్టులు పొందాయి. ఆ కంపెనీలు ఎలక్టోరల్ బాండ్లను ఇచ్చాక వాటిపై కేసులను ముగించారన్న వార్తలు వచ్చాయి. కొందరు నిపుణులు ఇది ప్రపంచంలోనే అతి పెద్ద కుంభకోణమని చెప్పారు.